# భారత జాతీయ కాంగ్రెస్ (INC)
# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ
# అసెంబ్లీ ఎన్నికలు- 2023

## అభయ హస్తం
# మేనిఫెస్టో

## ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటా సౌభాగ్యం !!

# మేనిఫెస్టో కమిటీ - ముందు మాట

గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో టీఆర్ఎస్ / బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టె విధంగా ఈ మేనిఫెస్టోను రూపొందించామని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము.

వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి , వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన మరియు సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే దిశగా ఈ మేనిఫెస్టోను రూపొందించి తెలంగాణ సమాజానికి అంకితమిస్తున్నాము.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నాము.

ఈ మేనిఫెస్టో రూపకల్పనలో సహకరించిన అన్ని వర్గాలకు, వ్యక్తులకు టీపీసీసీ తరపున మా హృదయపూర్వక ధన్యవాదాలు. మేనిఫెస్టో రూపకల్పనలో ప్రత్యేక పాత్ర పోషించిన కమిటి సభ్యులైన ప్రొ.అల్దాస్ జానయ్య, డా. లింగం యాదవ్ బైకాని, చామల శ్రీనివాస్, తిరుమలగిరి సురేందర్, అల్లం భాస్కర్ మరియు ఇతరులకు అభినందనలు.

ఇట్లు

**దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఛైర్మన్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటి

## విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| ☆ | సుపరిపాలన | 5 |
| ☆ | కాంగ్రెస్ 6 గ్యారంటీల కార్డు | 6 |
| ☆ | వరంగల్ రైతు డిక్లరేషన్ | 7 |
| ☆ | హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ | 9 |
| ☆ | చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ | 11 |
| ☆ | మైనారిటీ డిక్లరేషన్ | 14 |
| ☆ | కామారెడ్డి బీసీ డిక్లరేషన్ | 16 |
| 1. | తెలంగాణ ఉద్యమ అమరవీరుల సంక్షేమం | 19 |
| 2. | వ్యవసాయము-రైతు సంక్షేమం | 19 |
| 3. | నీటి పారుదల | 20 |
| 4. | యువత-ఉపాధి కల్పన | 20 |
| 5. | విద్యా రంగం | 21 |
| 6. | వైద్య రంగం | 23 |
| 7. | గృహ నిర్మాణం | 24 |
| 8. | భూ పరిపాలన ( రెవిన్యూ శాఖ ) | 24 |
| 9. | పౌరసరఫరాలు-నిత్యావసరాల పంపిణి | 25 |
| 10. | పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి | 25 |
| 11. | ప్రభుత్వ-ప్రయివేట్ ఉద్యోగుల సంక్షేమం | 26 |
| 12. | విద్యుత్ రంగం | 26 |
| 13. | పారిశ్రామిక రంగం | 27 |
| 14. | టిఎస్ఆర్టీసి సిబ్బంది సంక్షేమం | 28 |
| 15. | రవాణా ఆటో- డ్రైవర్ల సంక్షేమం | 29 |
| 16. | మద్యపాన విధానం (ఎక్సైజ్ పాలసీ ) | 29 |

విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 17. | మహిళా-శిశు సంక్షేమం | 29 |
| 18. | ఎస్సీ, ఎస్టీల సంక్షేమం | 30 |
| 19. | వెనుకబడిన తరగతుల సంక్షేమం (బిసి) | 30 |
| 20. | ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం (ఈబిసి) | 32 |
| 21. | మైనారిటీల సంక్షేమం | 32 |
| 22. | సింగరేణి కార్మికుల సంక్షేమం | 33 |
| 23. | కార్మికుల సంక్షేమం | 33 |
| 24. | సీనియర్ సిటిజన్స్ సంక్షేమం (చేయూత పెన్షన్) | 34 |
| 25. | మాజీ సైనికోద్యోగుల సంక్షేమం | 34 |
| 26. | న్యాయవాదుల సంక్షేమం | 34 |
| 27. | జర్నలిస్టుల సంక్షేమం | 35 |
| 28. | గల్ఫ్ కార్మికులు- ఎన్నారైల సంక్షేమం | 35 |
| 29. | దివ్యాంగుల సంక్షేమం | 36 |
| 30. | ట్రాన్స్ జెండర్స్‌ల సంక్షేమం | 36 |
| 31. | క్రీడారంగం | 36 |
| 32. | పోలీస్ - శాంతి భద్రతల వ్యవస్థ | 37 |
| 33. | పర్యాటక రంగం | 37 |
| 34. | జానపద కళలు-సినిమా-సాంస్కృతిక రంగం | 37 |
| 35. | ధార్మిక రంగం | 38 |
| 36. | పర్యావరణం | 38 |
| 37. | హైదరాబాద్ విజన్-2030 | 39 |
| | **జాబ్ క్యాలెండర్** | 41 |

# అభయ హస్తం మేనిఫెస్టో

## CHAPTER - I

## సుపరిపాలన

- ప్రస్తుత బీఆరెస్/టిఆరెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి , తెలంగాణా ప్రజల ఆకాంక్షల మేరకు, పూర్తి స్థాయి ప్రజాస్వామిక పరిపాలన ను అందిస్తాం.
- గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాదిరిగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతి రోజూ "ప్రజా దర్బార్ " నిర్వహిస్తాం.
- ఎంఎల్ ఏ లు తమ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి " ప్రజా దర్బార్ " లు నిర్వహిస్తారు .
- బీఆరెస్ / టిఆరెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వివిధ కుంభకోణాలు, అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయి రిటైర్డ్ హైకోర్ట్ న్యాయమూర్తిచే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
- పౌరసేవల హక్కుల చట్టాన్ని తీసుకువచ్చి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కొరకు ఒక సమగ్రమైన పోర్టల్‌ను ఏర్పాటుచేసి , ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పారదర్శకంగా పరిష్కరిస్తాం.
- ప్రజా ఫిర్యాదుల కొరకు ఒక టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెస్తాం.
- అన్ని ప్రభుత్వ పథకాల అమలుకోసం గ్రామీణ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.
- జిల్లాల, మండలాల పునర్వ్యవస్థీకరణను పరిశీలించి నూతన జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేస్తాం.
- కొత్తగా ఏర్పాటు చేసే ఒక జిల్లాకు స్వర్గీయ పీ.వీ. నరసింహారావుగారి పేరు పెడతాం.
- జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతాం.

# CHAPTER - II

## కాంగ్రెస్ 6 గ్యారంటీల కార్డు (అభయ హస్తం)

1. **మహాలక్ష్మి**

   మహిళలకు ప్రతీ నెల **రూ. 2500**

   **రూ. 500** కే గ్యాస్ సిలిండర్

   ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

2. **రైతు భరోసా ప్రతి ఏటా**

   రైతులకు, కౌలు రైతులకూ ఎకరానికి **రూ. 15000**

   వ్యవసాయ కూలీలకు **రూ.12000**

   వరి పంటకు క్వింటాలుకు **రూ. 500** బోనస్

3. **గృహ జ్యోతి**

   ప్రతి కుటుంబానికీ **200** యూనిట్ల **ఉచిత** విద్యుత్

4. **ఇందిరమ్మ ఇండ్లు**

   ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు **రూ. 5 లక్షలు**

   ఉద్యమకారులకు **250** చ.గ. ఇంటి స్థలం.

5. **యువ వికాసం**

   విద్యార్థులకు **రూ. 5 లక్షల** విద్యా భరోసా కార్డు.

   ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్

6. **చేయూత**

   **రూ. 4000** నెల వారీ పింఛను (పెన్షన్)

   **రూ. 10 లక్షల** రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా

# CHAPTER - III

# వరంగల్ రైతు డిక్లరేషన్

1. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ.
2. **ఇందిరమ్మ రైతు భరోసా**
   - భూమి ఉన్న రైతులతో పాటు, కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు
   - భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు.
3. అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు
4. మూతబడిన చక్కెర కర్మాగారాలు తెరిపించి, పసుపు బోర్డు ఏర్పాటు
5. **పంట భీమా MGNREGS లో వ్యవసాయ పనుల అనుసంధానం**
   - వివిధ కారణాలతో పంట నష్టపోతే తక్షణం నష్టపరిహారం అందేలా పటిష్టమైన పంటల బీమా పథకం
   - రైతు కూలీలు, భూమి లేని రైతులకు సైతం రైతు బీమా పథకం వర్తింపు.
   - మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం
6. **భూమి యాజమాన్య హక్కులను అందించడం మరియు రక్షణ**

   పోడు భూముల రైతులకు, అసైన్డ్ భూముల లబ్దిదారులకు క్రయ, విక్రయాలతో సహా అన్ని యాజమాన్య హక్కులు

   ధరణి పోర్టల్ రద్దు. దాని స్థానంలో అందరి భూములకు రక్షణ కల్పించేలా. సరికొత్త రెవెన్యూ వ్యవస్థ
7. నకిలీ విత్తనాలు, పురుగు మందులపై ఉక్కుపాదం, కారణ వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులతో కఠిన చర్యలు. వారి ఆస్తుల జప్తు చేసి రైతులకు పరిహారం.

8. ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా, నిర్దిష్ట సమయంలో అసంపూర్ణ ప్రాజెక్టుల పూర్తి.

9. **రైతు కమిషన్ మరియు కొత్త వ్యవసాయ విధానం**
   - రైతు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం, చట్ట పరమైన అధికారాలతో రైతు కమీషన్ ఏర్పాటు
   - లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా, తెలంగాణ వాతావరణ పరిస్థితులకు అనువుగా నూతన వ్యవసాయ విధానం- పంటల ప్రణాళిక

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించబోయే మద్దతు ధర వివరాలు:**

| క్ర. సం. | పంట వివరాలు | ప్రస్తుత మద్దతు ధర రూ. లు | కాంగ్రెస్ వాగ్దానం రూ. లు |
|---|---|---|---|
| 1. | వరి ధాన్యం | 2,183 | **2,683** |
| 2. | మొక్కజొన్న | 1,870 | **2,200** |
| 3. | కందులు | 6,300 | **6,700** |
| 4. | సొయాబీన్ | 3,950 | **4,400** |
| 5. | పత్తి | 6,025 | **6,500** |
| 6. | మిర్చి | - | **15,000** |
| 7. | పసుపు | - | **12,000** |
| 8. | ఎర్ర జొన్న | - | **3,500** |
| 9. | చెరుకు | - | **4,000** |
| 10. | జొన్నలు | 2,758 | **3,050** |

# హైదరాబాద్ యూత్ డిక్లరేషన్

## 1. అమరవీరుల, ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు:

- తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు తల్లి/తండ్రి/భార్యకు రూ. 25000 ల నెలవారీ అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేత.
- ఉద్యమంలో పాలొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు, జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు.

## 2. పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు:

- మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.
- మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ.
- ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి.
- నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు.
- ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ.

## 3. నిరుద్యోగ నిర్మూలన:

- కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్లు ఏర్పాటు చేసి, 7 జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్లను, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను నెలకొల్పడం.
- ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్ కల్పన.
- విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేసి, రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన.

- ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ మరియు గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు.

## 4. ఫీజు రీయింబర్స్మెంట్ మరియు మెరుగైన ఉన్నత విద్య:

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, (EWS) వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్తో పాటు, పాత బకాయిలు పూర్తిగా చెల్లింపు.
- పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతో పాటు, ఆదిలాబాద్, ఖమ్మం, మరియు మెదక్ జిల్లాల్లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు.
- బాసరలోని రాజీవ్ గాంధీ IIIT తరహాలో 4 నూతన IIIT లను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం.
- అమెరికాలోని IMG అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం.
- పోలీసు మరియు ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్లలో 2 విద్యాలయాలను ఏర్పాటు చేసి, 6వ తరగతి నుండి పట్టభద్రులయ్యేవరకు నాణ్యమైన విద్యను అందించడం.

## 5. యువ మహిళా సాధికారత:

- 18 సం॥లు పైబడి, చదువుకొనే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ల అందజేత.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

## 1. ఎస్సీ రిజర్వేషన్ల పెంపు - ఎస్సీ వర్గీకరణ:

a. జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18%కి పెంపు. ఎస్సీ రిజర్వేషన్లలో ఏ, బి, సి, డి వర్గీకరణ అమలుకై గట్టి చర్యలు.

## 2. అంబేద్కర్ అభయ హస్తం:

b. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందజేత. వచ్చే ఐదేళ్లలో ప్రతి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో పథకం అమలు.

## 3. ప్రత్యేక రిజర్వేషన్లు:

- ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్ మరియు అన్ని కాంట్రాక్టులలో ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లు. ప్రైవేట్ విద్యా సంస్థలలో, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్ల కల్పన.

## 4. ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం:

- ఇళ్లులేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేత. ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఈ పథకం వర్తింపు.

## 5. అసైన్డ్ భూముల పునరుద్ధరణ - సమాన హక్కులు

- బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి అసైనీలకే అన్ని హక్కులతో పునరుద్ధరణ.

- ప్రజా ప్రయోజనార్థం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం.

## 6. పోడు పట్టాల పంపిణీ:

- శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ.

## 7.సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం (SSGGAP Scheme)

- ఈ పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు కేటాయింపు.

## 8.3 ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు:

- మాదిగ, మాల, మరియు ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్కు రూ.750 కోట్ల నిధుల మంజూరు.

## 9. 3 ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు:

- తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, మరియు ఎరుకుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్కు రూ.500 కోట్ల నిధుల మంజూరు.

## 10. 5 కొత్త ఐటీడీఏలు - 9 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు:

- మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్ నగర్ లలో 5 కొత్త ఐటీడీఏల ఏర్పాటు. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల స్థాపన.

## 11. విద్యా జ్యోతులు పథకం:

- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదవ తరగతి పాసైతే రూ.10,000, ఇంటర్ పాసైతే రూ. 15,000, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25,000, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. లక్ష అందజేత.
- ఎంఫిల్, పీహెచ్డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు రూ.5 లక్షలు అందజేత.

## 12. రెసిడెన్షియల్ స్కూళ్ళు, హాస్టల్స్, మరియు విదేశాల్లో విద్య:

- ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు.
- ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికి హాస్టల్ సదుపాయ కల్పన.
- విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత.

# మైనారిటీ డిక్లరేషన్

## 1. ఆర్థిక ప్రగతి, సాధికారత:

- ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోపు కుల గణన. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో, సంక్షేమ పథకాల్లో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు.
- మైనార్టీల బడ్జెట్ రూ.4,000 కోట్లకు పెంపు. బడ్జెట్ నిధుల వినియోగాన్ని నిర్ధారించడానికి ప్రత్యేకంగా మైనారిటీల సబ్-ప్లాన్ తీసుకొస్తాం.
- నిరుద్యోగ మైనార్టీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏటా రూ.1,000 కోట్ల కేటాయింపు

## 2. విద్య, ఉపాధి:

- అబ్దుల్ కలాం తౌఫా-ఎ-తలీమ్ పథకం ద్వారా PhD., M.Phil పూర్తి చేసిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మైనార్టీ యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం.
- పీజీకి రూ. లక్ష, గ్రాడ్యుయేషన్కి రూ. 25,000, ఇంటర్కు రూ. 15,000, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.10,000.
- తెలంగాణ సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డ్, మైనార్టీ , క్రిస్టియన్ కార్పొరేషన్, హజ్ హౌస్, ఉర్దూ అకాడమీ మొదలైన మైనార్టీ సంస్థల్లో ఖాళీల భర్తీ.
- ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక DSC

## 3. హక్కులు, సంస్కృతి పరిరక్షణ:

- ఇమామ్లు, మ్యూజిన్లు, ఖాదీమ్లు, పాస్టర్లు, గ్రంథిలతో పాటు మతబోధకులందరికీ

నెలవారీ గౌరవ వేతనం రూ.10,000 - 12,000

- తెలంగాణ రాష్ట్ర మైనార్టీల కమిషన్ చట్టం, 1998 సవరణ, మైనార్టీల సంక్షేమం, వివక్ష విధానాలపై తగిన మార్పులను చేసేందుకు ఏటా అసెంబ్లీలో వార్షిక నివేదిక
- వక్ఫ్ బోర్డ్ భూముల, ఆస్తుల రికార్డులను డిజిటలైజేషన్. ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డ్ ఆస్తుల స్వాధీనం, తిరిగి వక్ఫ్ బోర్డు కింద నమోదు. పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాల నిర్వహించేందుకు ఆర్థికంగా బలోపేతం చేస్తాం.
- ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికలకు రక్షణ, భూముల కేటాయింపు

## 4. మౌలిక సదుపాయాలు, సంక్షేమం

- ఇళ్లు లేని ముస్లిం, క్రిస్టియన్, సిక్కు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇంటి స్థలం, రూ.5 లక్షలు
- ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులలో వధువులకు ఆర్థిక సహాయం రూ.1,60,000

## • 5. అభివృద్ధికి ప్రోత్సాహం:

- SETWIN పునరుద్ధరణ, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఓల్డ్ సిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (QQSUDA) ఏర్పాటు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్

## A .రిజర్వేషన్లు

1. కుల గణన, బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు.
2. కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23% నుండి 42%కి పెంపు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ.
3. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42% రిజర్వేషన్.

## B . నిధులు

4. బీసీ సబ్ ప్లాన్ తగినన్ని నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్లోనే చట్టబద్ధమైన హెూదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు.
5. బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ. 20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయింపు.

## C. సంక్షేమం

6. ఎంబీసీ కులాల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ.
7. అన్ని బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్ల ఏర్పాటు. బీసీ యువత చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని, వడ్డీ లేని రుణాలు
8. అన్ని జిల్లా కేంద్రాల్లో రూ. 50 కోట్లతో కన్వెన్షన్ హాల్, ప్రెస్ క్లబ్, స్టడీ సర్కిల్, లైబ్రరీ, క్యాంటీన్లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు. బీసీ ఐక్యత భవన్లోనే జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయం ఏర్పాటు.

## D. విద్య

9. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం, ప్రతి జిల్లాలో  ఒక కొత్త డిగ్రీ కళాశాల.
10. రూ.3 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం గల బీసీ కుటుంబాల యువతకు ర్యాంక్తో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రీయింబర్స్మెంట్.

## E. చేతి వృత్తులకు సాయం

11. "వృత్తి బజార్" పేరుతో ప్రతి మండలంలో 50 దుకాణాల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, మంగలి, వడ్రంగి, చాకలి, కమ్మరి, స్వర్ణకారుల వంటి చేతి వృత్తుల వారికి ఉచితంగా షాపు స్థలాలు అందజేత.
12. గీత కార్మికులు మరియు చేనేత కార్మికులకు ప్రస్తుతం ఉన్న 50 ఏండ్ల వృద్ధాప్య పింఛన్ అర్హత వయస్సునే మిగతా అన్ని చేతి వృత్తులు చేపట్టే వారికి వర్తింపు.
13. బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు రూ.10 లక్షల ఆర్థిక సహాయం.

## F. వివిధ సామాజిక వర్గాలకు హామీలు

**14. ముదిరాజ్**

G.O.Ms.No. dt.  19/02/2009 పునరుద్ధరణ. ముదిరాజ్, ముత్రాసు, తెనుగోళ్ల సామాజిక వర్గాలను  BC-D నుండి BC-A లోకి చేర్చడం.

**15. గంగపుత్ర**

ఎ. మత్స్యకార హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు. ఆక్వాకల్చర్కు ప్రోత్సాహం, క్యాప్టివ్ సీడ్ నర్సరీలు, మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి మత్స్య సంపద అభివృద్ధి కార్యక్రమాలు.

**16. గొల్ల కురుమలు**

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 2వ దశ గొర్రెల పంపిణీ.

**17.** గౌడ్

ఎ. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కేటాయింపు. ఈత మొక్కలు, బిందు సేద్యం, కాంపౌండ్ నిర్మాణాలపై 90% సబ్సిడీ.

బి. మద్యం షాపుల లైసెన్సులలో గౌడ్లకు ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 15% నుంచి 25%కి పెంపు.

సి. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగాం జిల్లాగా పేరు మార్పు.

**18.** మున్నూరు కాపు

తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాల పంపిణీ.

**19.** పద్మశాలి

ఎ. జగిత్యాల, నారాయణపేట, భువనగిరిలలో మెగా పవర్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు.

బి. పద్మశాలీలకు పవర్ లూమ్స్ మరియు పరికరాలపై 90% సబ్సిడీ.

**20.** విశ్వకర్మ

ఎ. మంగలి, స్వర్ణకారులు, కమ్మరి, వడ్రంగులు, కుమ్మరులకు 90% సబ్సిడీతో టూల్ కిట్లు.

బి. పట్టణ ప్రాంతాల్లో షాప్ల ఏర్పాటుకు భూమి కేటాయింపు.

**21.** రజక

ఎ. రజక యువతకు పట్టణాల్లో లాండ్రోమెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు రూ.10 లక్షలు.

బి. రాష్ట్ర వ్యాప్తంగా ధోబీ ఘాట్ల ఆధునీకరణ కోసం ప్రతి జిల్లాకు రూ.10 కోట్లు కేటాయింపు.

# CHAPTER - IV

## .1. తెలంగాణ ఉద్యమ అమరవీరుల సంక్షేమం

- తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, గౌరవ భృతిని అందిస్తాం.

## 2. వ్యవసాయము - రైతు సంక్షేమం

- వడ్డీ లేని పంట రుణాలను రూ. 3 లక్షల వరకు అందచేస్తాం
- రాయపూర్ ఏఐసిసి రైతుల తీర్మానాలను అమలు చేస్తాం.
- గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ విధానాన్ని తిరిగి ప్రారంభిస్తాం.
- వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత కరెంట్.
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన రైతులని ఆర్థికంగా ఆదుకుంటాం, ముంపుకు గురైన గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాలలో కరకట్టలు నిర్మిస్తాం.
- యుపిఏ ప్రభుత్వం తెచ్చిన 2013 భూసేకరణ చట్టంను యదావిధిగా అమలు చేస్తాం.
- "ఆదర్శ రైతు" విధానాన్ని తిరిగి పునరుద్దరిస్తాము. ప్రతి మండలానికి ఒక మార్కెట్ యార్డును ఏర్పాటు చేస్తాం.
- వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలను ప్రతి మండల స్థాయిలో ఏర్పాటు చేస్తాం.
- ప్రస్తుత ప్రభుత్వము నిర్లక్ష్యం చేసిన వ్యవసాయ సబ్సీడీలను (విత్తన సబ్సీడీ, ట్రాక్టర్‌లతో పాటూ వ్యవసాయ యంత్రాలపై సబ్సీడీ, ఎరువుల సబ్సీడీ, పురుగు మందుల సబ్సీడీ మొదలయినవి) తిరిగి రైతులకు అందచేస్తాం.
- ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్పుట్ సబ్సీడీని అందచేస్తాం.
- మొక్కజొన్న పంటకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తాం.
- వరిధాన్యం కొనుగోలులో తేమ శాతం నెపంతో తరుగు తీసే విధానాన్ని రద్దు చేస్తాం.
- వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తాం.
- నానాటికీ అంతరించిపోతున్న " సాంప్రదాయ పంటలను" ( చిరు ధాన్యాలు, పప్పు

ధాన్యాలు, మరియు నూనె గింజలు) ప్రోత్సహించటానికి మద్దతు ధరతో పాటూ, మార్క్ ఫెడ్ ( మార్కెటింగ్ ) వ్యవస్థను పటిష్టం చేస్తాం.

- హైదరాబాద్ మరియు ఇతర ప్రధాన నగర శివార్లలో కూరగాయల ఉత్పత్తి, పాడి పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.
- ప్రస్తుత ప్రభుత్వం సేకరించిన అసైన్డ్ మరియు పోడు భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం పై పునః పరిశీలించి చెల్లిస్తాం.
- ప్రజాభిప్రాయ సేకరణతో హైకోర్టు ఆదేశానుసారం ఫార్మా సిటీలను రద్దు చేస్తాం.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగ అభివృద్ధి పనులలో ప్రాధాన్యత ఇస్తాం.
- పాల ఉత్పత్తిదారులకు లీటర్‌కు రూ. 5 ప్రోత్సాహకాన్ని ఇస్తాం.
- కోతుల నివారణకు ప్రతి జిల్లాలో స్టెరిలైజ్ ( సంతాన నిరోధక ) కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం.

## 3. నీటి పారుదల

- కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి మరియు అవకతవకలపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తాం.
- కృష్ణా నదీ జలాలలో తెలంగాణాకు రావలసిన న్యాయమైన వాటాను సాధిస్తాం.
- పాలమూరు - రంగా రెడ్డి నీటి ప్రాజక్టుకు జాతీయ హెూదాకై కృషి చేస్తాం.
- డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ ప్రాణహిత - చేవెళ్ల ప్రాజక్టును పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్, మరియు ఇతర జిల్లాలకు నీరు అందిస్తాం.
- రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని నీటి ప్రాజక్టులను సకాలంలో పూర్తి చేసి, హరిత తెలంగాణాను సాధిస్తాం.
- తెలంగాణలో ఉన్న దాదాపు 40 వేల చెరువుల నిర్వహణ , మరమ్మత్తులను ప్రభుత్వం గుర్తించి వాటి భాద్యతలను నీటి సంఘాలకు అప్పగిస్తాం.

## 4. యువత -ఉపాధి కల్పన

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి క్యాబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీ ని

ప్రకటిస్తూ ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను 6 నెలలలోనే భర్తీ చేస్తాం.

- రాష్ట్రంలో ఉన్న దాదాపు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం.
- ఒక్కసారి రుసుము చెల్లించి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేరు నమోదు చేసుకున్నట్లయితే అభ్యర్థులు ఆ సంవత్సరంలో మిగతా నోటిఫికేషన్లకు రుసుం చెల్లించవలసిన అవసరంలేదు.
- అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తాం.
- ప్రతి జిల్లా కేంద్రంలో ఒక పారిశ్రామిక వార్డును ఏర్పాటు చేసి దానికి అనుబంధంగా ఉపాది నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం.
- రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు గాను ' తెలంగాణా స్టడీ సర్కిల్స్ ' ఏర్పాటు చేస్తాం.
- రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను 1000 కోట్ల నిధితో ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తాం.

## 5. విద్యా రంగం

- ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్యా భరోసా కార్డు అందచేస్తాం.
- ప్రతి విద్యార్థి, విద్యార్దినులకు ఫ్రీ (ఇంటర్నెట్) వైఫై సౌకర్యం కల్పిస్తాం.
- భారత దేశంలోనే తెలంగాణా రాష్ట్రాన్ని ఒక నాణ్యమైన ఎడ్యుకేషనల్ హబ్‌గా వచ్చే 5 ఏళ్లలో తీర్చిదిద్దుతాం.
- ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేస్తాం, మరియు ఉచిత ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం కల్పిస్తాం.
- కాంగ్రెస్ పార్టీ అమలుచేసిన ఫీజురీఎంబర్స్ మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తాం.
- విద్యా సంస్థలలో చదివే ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ బాల బాలికలకు ప్రస్తుత స్కాలర్ షిప్ లను పెంచి సకాలంలో అందచేస్తాం.

- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనాన్ని రూ. 10,000 లకు పెంచుతాం.
- విదేశీ విద్యకు అర్హులైన బీసీ, ఎస్సి, ఎస్టీ , మైనారిటీ , ఈబీసీ వర్గాలకు రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందిస్తాం.
- విద్యారంగానికి బడ్జెట్ లో ప్రస్తుత వాటా 6% నుండి 15% వరకు పెంచుతాం.
- అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తాం.
- బీఆరెస్/టీఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన దాదాపు 6 వేల పాఠశాలలను తిరగి మెరుగైన సదుపాయాలతో పునఃప్రారంభిస్తాం.
- ప్రతి చిన్న గ్రామానికి ఒక ప్రయిమరీ స్కూల్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అప్పర్ ప్రయిమరీ, మరియు హై స్కూల్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్, జూనియర్ కాలేజీ లను  ఏర్పాటుచేస్తాం.
- ప్రతి నియోజక వర్గం హెడ్ క్వార్టర్స్  లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతి జిల్లా  హెడ్ క్వార్టర్స్‌లో ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజి ఏర్పాటు చేస్తాం.
- దశల వారీగా ప్రభుత్వపాఠశాలాల్లో ఇంగ్లీష్  మీడియంలో బోధనా విధానాన్ని ప్రవేశపెడతాం.
- ప్రతి హైస్కూల్ లో PET టీచర్ లను నియామకం చేసి  ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తాం.
- అన్ని ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో  పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలకు రూ. 42,000 లు, యూనివర్సిటీలలో పనిచేస్తున్న Part Time Lecturers గౌరవ వేతనాలు  రూ. 50,000  లుగా  సవరించి అమలు చేస్తాం.
- ప్రతి విశ్వవిద్యాలయాలో ప్రతి రీసర్చ్ స్కాలర్ కి నెలకు 10,000 రూపాయలు ఫెలోషిప్ రూపంలో అందచేస్తాం.
- ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాలో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేస్తాం.
- TS SERT  ని పూర్తిగా ప్రక్షాళన చేసి సిబ్బందిని నియమించి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం.

- ఉన్నత విద్యామండలిని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత విద్యలో ప్రమాణాలను పెంచుతాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి బడ్జట్ లోనే ప్రతి యూనివర్సిటీ కి సరిపడా ప్రత్యేకనిధులు కేటాయించి, మౌలిక వసతులు, మరియు హాస్టల్ వసతులను ఆధునీకరిస్తాం.
- రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న DEO, MEO పోస్టులను భర్తీ చేస్తాం.
- ఫీ రెగ్యులేటరి కమిటీ ఏర్పాటు చేసి ప్రయివేటు స్కూల్స్‌లో ఫీజులను నిర్ణయిస్తాం.
- ప్రైవేట్ రంగంలో ఉన్న అన్నీ విద్యా సంస్థలలో ప్రమాణాలను మరియ నాణ్యతను పెంపొందించే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టాలకు సవరణలు చేస్తాం.
- ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ల సమస్యలు పరిష్కరిస్తాం.
- 67 డిగ్రీ మరియు ఇతర ఎయిడెడ్ కళాశాలలకు పూర్వ వైభవం తీసుకు వస్తాం.
- రాష్ట్రంలో వున్నా అన్ని గురుకుల విద్యాసంస్థలను ఆధునీకరించి నాణ్యమైన విద్య తోపాటు, నాణ్యమైన భోజన సౌకర్యాలను అందిస్తాం.

## 6. వైద్య రంగం

- అత్యవసర వైద్య సేవలకు 108, 104 అంబులెన్స్ లను ఆధునీకరించి విస్తరిస్తాం.
- ప్రతి జిల్లా కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులఏర్పాటు.
- ప్రతి నియోజక వర్గంలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ మరియు ప్రసూతి ఆస్పత్రులను ఏర్పాటు చేస్తాం.
- అన్ని మున్సిపాలిటీలలో 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేస్తాం.
- ప్రభుత్వ వైద్య కళాశాలల లో భోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి, నాణ్యమైన వైద్య విద్యను అందిస్తాం.
- ఆర్ఎంపీ, పీఎంపీ లకు ఆరు నెలల శిక్షణ ఇచ్చి 2009 యాక్ట్‌ను అమలుచేస్తాం.
- ఆరోగ్య శ్రీ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు రూ. 10 లక్షల వరకు వర్తింపు.
- ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి మోకాలు సర్జరీ వర్తింప చేస్తాం.

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్యుల, నర్సుల  పోస్టులు భర్తీ చేస్తాం.
- తెలంగాణాను ఆరోగ్యకర రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుంది
- రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్య రంగ వాటాను రెట్టింపు చేస్తాం.
- బీఆరెస్/ టీఆరెస్  ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరించి  మౌలిక వసతులను కల్పించి, నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందిస్తాం.

## 7. గృహ నిర్మాణం

- ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే నూతన గృహ నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తాం.
- ఇల్లు లేని ఎస్ సి , ఎస్ టి  కుటుంబాలకు ఇంటి స్థలం ఉంటే నూతన గృహ నిర్మాణం కోసం రూ. 6 లక్షలు ఇస్తాం.
- ఇందిరమ్మ ఇండ్లు : ఇళ్ళు లేని ప్రతి పేద వారికి  ఇంటి స్థలంతోపాటూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం.
- తెలంగాణా రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది , రానున్న 5 ఏళ్లలో ప్రతీ కుటుంబానికీ పక్కా ఇంటిని  అందిస్తాం.

## 8. భూ పరిపాలన ( రెవిన్యూ )

- "ధరణి"  స్థానంలో  "భూమాత" పోర్టల్ ను  ప్రవేశ పెట్టి సమగ్ర భూకమతాల సర్వే ఆధారంగా భూహక్కులు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తాం.
- కోనేరు రంగా రావు ల్యాండ్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తాం.
- భూకమతాల  సర్వే చేసి ప్రతి రైతుకు " భూధార్ కార్డు " ను అందచేస్తాం.
- "ల్యాండ్ కమీషన్"  ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూములను పరిరక్షించి , పౌరుల భూ హక్కులను కాపాడేందుకు ' రెవెన్యూ ట్రిబ్యునల్ ' ను ఏర్పాటు చేస్తాం.
- భూ సంస్కరణల ద్వారా గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన దాదాపు 25 లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి భూహక్కులను లబ్దిదారులకు కల్పిస్తాం.

- భూతగాదాలు మరియు భూవివాదాలు లేని పారదర్శకమైన ఆన్ లైన్ వ్యవస్థ ద్వారా ప్రతి భూ యజమానికి పూర్తి హక్కును కల్పించటమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం.
- నిషేదిత జాబితాలో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలో తొలగిస్తాం.

## 9 . పౌరసరఫరాలు / నిత్యావసరాల పంపిణీ

- రేషన్ కార్డులపై  ఇకనుండి సన్న బియ్యం సరఫరా చేస్తాం.
- అర్హతకు అనుగుణంగా బీపీఎల్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ తక్షణమే ఆరంభించి నిరంతరం కొనసాగిస్తాం.
- అర్హులైన వారందరికీ  కొత్త రేషన్ కార్డులు అందచేస్తాం.
- అన్ని రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా  ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్రంలో వున్న ప్రజా పంపిణీ రేషన్ డీలర్స్ కు రూ. 5 వేలు గౌరవ వేతనంతో పాటూ కమిషన్ పెంపు.

## 10. పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి

- రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన 73,74 రాజ్యాంగ సవరణ  ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు  నిధులు, విధులు మరియు నిర్వహణ పూర్తి స్థాయిలో అప్పగిస్తాం.
- MGNREGS  దినాలను 150 రోజులకు పెంచుతూ కనీస వేతనాన్ని రూ. 350 లకు పెంచుతాం.
- గ్రామ పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం అందచేస్తాం.
- గిరిజన ప్రాంతాల లోని  PESA చట్టాన్ని సవరణలతో అమలుచేస్తాం.
- గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లకు గౌరవ వేతనం నెలకు రూ. 1500 ఇస్తాం..
- మాజీ సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు,  మరియు జడ్పీటీసీ  సభ్యులకు గౌరవ పెన్షన్ అందచేస్తాం.
- సర్పంచులు, MPTC లకు, ZPTC లకు గౌరవ వేతనం పెంపునకు తగిన చర్యలు తీసుంటాం.

- ఇటీవలి కాలంలో నియమించిన " పంచాయితీ సెక్రటరీ " ల సర్వీసును తక్షణమే క్రమబద్దీకరించి , పూర్తిస్థాయి వేతనాలు చెల్లిస్తాం.

## 11. ప్రభుత్వ / ప్రయివేట్ ఉద్యోగుల సంక్షేమం

- ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్ లో వున్న మూడు DA లను తక్షణం చెల్లిస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఫస్టు తారీఖున వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటాం. సప్లిమెంటరీ బిల్లులను 15 పనిదినాలలో చెల్లిస్తాం.
- ప్రస్తుతం ఉన్న CPS విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ (OPS) విదానాన్ని అమలు చేస్తాం.
- ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు ఇచ్చే DA ను సకాలంలో ప్రకటించి బకాయిలను నేరుగా ఉద్యోగస్తులకు చెల్లిస్తాం.
- G.O 317 సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తాం. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలను Transfer Calender ద్వారా ఏటా వేసవి కాలంలో చేపడతాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే కొత్త PRC ని ప్రకటించి 6 నెలలలోపు సిఫారసులను అమలు చేస్తాం.
- ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని ఆసుపత్రులలో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డ్స్ జారీ చేస్తాం.
- ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఆశా వర్కర్లకు, IKP (ఇందిరా క్రాంతి పథకం ) MGNREGS ఉద్యోగులకు తక్షణమే వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తాం.
- అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ కింద 150 రోజులకు పెంచుతూ కనీస వేతనాన్ని రూ. 350 లకు పెంచుతాం.

## 12. విధ్యుత్ రంగం

- 200 యూనిట్ల లోపు కరెంట్ వాడే వినియోగదారులందరికీ ఉచిత కరెంట్ . రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, మరియు ఆధునీకరణ కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తాం.

## 13. పారిశ్రామిక రంగం

- ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో " పారిశ్రామిక వాడలు " ఏర్పాటు చేస్తాం.
- నిరుద్యోగులకు ఉపాధి కల్పనగా ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని తీసుకు వచ్చి, చిన్న మరియు మధ్య తరగతి పరిశ్రమలకు భారీ ప్రోత్సాహకాలు అందచేస్తాం.
- 2030 నాటికి తెలంగాణను 500 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తగిన చర్యలు తీసుకుంటాం.
- NH 67 వెంబడి, హైదరాబాద్-మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్ను, నిల్వ, రవాణా మరియు ఎగుమతి సులభతరం చేస్తూ పరిశ్రమల ఏర్పాటుకు ప్లగ్ మరియు ప్లే కోసం బలమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తాం.
- హైదరాబాద్లో ఐటీఐఆర్ ప్రాజెక్టు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యేలా చెర్యలు తీసుకుంటాం.
- హైదరాబాద్లో సెమీకండక్టర్ పరిశ్రమను ఆకర్షించేందుకు ఫ్యాబ్ సిటీ ప్రాజెక్టును పునఃప్రారంభిస్తాం.
- ఎగుమతి ఆధారిత వృద్ధిని ప్రోత్సహించడానికి హైదరాబాద్లో 4 డ్రై పోర్ట్లను అభివృద్ధి చేస్తాం.
- ఆటోమొబైల్ మరియు లాజిస్టిక్స్ పరిశ్రమల గమ్యస్థానంగా హైదరాబాద్ను అభివృద్ధి చేయడం, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి మరియు ఉపాధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టబడుతుంది.
- పూచికత్తు లేకుండా రుణాలను అందించడానికి MSME ల కోసం రాష్ట్ర స్థాయి క్రెడిట్ గ్యారెంటీ పథకం ప్రారంభిస్తాం.
- 
- AI & మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ మరియు బిగ్ డేటా, బ్లాక్చెయిన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ (VR) మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), సస్టైనబుల్ ఎనర్జీలో నిమగ్నమైన స్టార్టప్లకు ప్రోత్సాహకాలు మరియు రాయితీలు అందించబడతాయి.
- తెలంగాణలోని స్టార్టప్లు మరియు MSME లకు టెక్నాలజీని అప్గ్రేడ్ చేయడానికి కోటి రూపాయల వరకు పెట్టుబడికి 25% సబ్సిడీ అందించబడుతుంది.

- వరంగల్‌ను ఫిన్‌టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా రూపొందించడానికి రూ.500 కోట్లతో ఫిన్‌టెక్ టవర్‌ను అభివృద్ధి చేస్తాం.
- భద్రాచలం, ఆసిఫాబాద్‌లలో తేనెటీగల పెంపకం మరియు తేనె ఉత్పత్తి కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలు నిర్మిస్తాం.
- పట్టుపురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు నాగర్‌కర్నూల్, జగిత్యాలలో సెరికల్చర్ కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను నిర్మిస్తాం.
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై ఆసక్తి ఉన్న యువతకోసం నెహ్రూ మండల్ యూత్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేస్తాము. ఈ పార్కులు ఉపాధిని అందిస్తాయి, మండల ప్రధాన కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తాయి మరియు స్థానిక పారిశ్రామిక స్థావరాన్ని సృష్టిస్తాయి.
- NH 44 వెంట ఆదిలాబాద్, నిర్మల్ నుండి హైదరాబాద్ వరకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- విజయ డైరీ ని దేశంలోనే అగ్రగామి పాల బ్రాండ్ గా అభివృద్ధి చేస్తాం

## 14. టీఎస్ ఆర్ టీ సి సిబ్బంది సంక్షేమం

- ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేసి, రెండు PRC బకాయిలు వెంటనే చెల్లిస్తాం.
- వచ్చే PRC పరిధి లోకి TSRTC కార్మికులను చేరుస్తాం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలను కల్పిస్తాం.
- ఆర్టీసీ బస్ లను ఆధునీకరించి విస్తరిస్తాం, అధునాతనమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం.
- ఆర్టీసీ యూనియన్ పునరుద్దరణ కు అనుమతి ఇస్తాం.

## 15. రవాణా - ఆటో డ్రైవర్ల సంక్షేమం

- ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 12000 లు ఆర్థిక సహాయం అందచేస్తాం.
- రవాణా వాహనాలపై సింగల్ పర్మిట్ విధానాన్ని ప్రవేశపెడతాం.
- రవాణా వాహనాల ఫిట్ నెస్ చలానాలను సంవత్సరానికి ఒకసారి సమీక్షించి సవరిస్తాం.
- ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పిస్తాం.
- ప్రతి పట్టణంలో ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తాం.
- పెండింగ్ లో ఉన్న అన్ని ట్రాఫిక్ చలానాలు 50% రాయితీతో ( One Time Settlement ) ద్వారా పరిష్కరిస్తాం.

## 16. మద్యపాన విధానం (ఎక్సైజ్ పాలసీ )

- ప్రస్తుత ఎక్సయిజ్ విధానాన్ని పునః పరిశీలించి పాలసీలో అవసరమైన సవరణలు చేస్తాం.
- బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తాం.
- నీరా ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించి , గీత కార్మికుల ఉపాధిని పరిరక్షిస్తాం.
- గుడుంబా, కల్తీ కల్లు , డ్రగ్స్ సరఫరా పై కఠిన చర్యలు తీసుకుని నియంత్రిస్తాం.
- మత్తు బానిసలకు పునరావాస కేంద్రాలు ( రిహాబిలేషన్ సెంటర్స్) ప్రతి జిల్లా ఆసుపత్రిలోనూ ఏర్పాటు చేస్తాం.

## 17. మహిళా - శిశు సంక్షేమం

- 'కళ్యాణమస్తు' : ప్రతి నిరుపేద ఆడబిడ్డ వివాహానికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయంతో పాటూ , ఇందిరమ్మ కానుకగా 10 గ్రాముల (తులం) బంగారం .
- మహిళలు అందరికీ ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం.
- మహిళల రక్షణకు పటిష్టమైన భద్రతా చర్యలు , మహిళా కమీషన్ ను బలోపేతం చేస్తాం.

- స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీతో రుణాలను అందచేస్తాం.
- మహిళా పారిశ్రామికవేత్తల కొరకు నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటూ ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తాం.
- మహిళా పోలీసింగ్‌ని పటిష్ఠ పరచి గ్రామాలకు, పట్టణాలకు విస్తరింప చేస్తాం.
- డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలను నిర్మించి వడ్డీ లేని రుణాలను అందిస్తాం.
- పుట్టిన ప్రతి ఆడ శిశువుకు ఆర్థిక సహాయంతో కూడిన **"బంగారు తల్లి"** పథకాన్ని పునరుద్ధరిస్తాం.
- అంగన్వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18000 లకు పెంచుతూ ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రతను కల్పిస్తాం.

## 18. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం

- చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను పూర్తిగా అమలు చేస్తాం. **(పూర్తి వివరాలు పేజీ నెం.11)**
- సమ్మక్క సారలమ్మ ఉత్సవాలను జాతీయ పండుగగా గుర్తిస్తాం.
- మాదాసి కురువ - మాదారి కురువల విజ్ఞప్తులను పరిశీలిస్తాం.
- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం.

## 19. వెనుకబడిన తరగతుల సంక్షేమం (BC)

- ముదిరాజ్ కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- యాదవ, కురుమ కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- మున్నూరు కాపు కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- పద్మశాలీలకు సిరిసిల్లలో నూలు డిపోలను ఏర్పాటు చేస్తాం.

- పద్మశాలి కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- గౌడ కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- నాయీ బ్రాహ్మణ ( మంగలి ) కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం.
- విశ్వ కర్మ కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- వడ్డెర కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- రజక కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- పెరిక (పురగిరి క్షత్రియ) కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం.
- ఎంబీసీ ల కార్పొరేషన్ ను పటిష్టం చేసి తగు నిధులు కేటాయిస్తాం,
- తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశలో బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే అంశాన్ని పునః పరిశీలించి అమలుచేస్తాం.
- సంచార జాతులకు నిధులతో కూడిన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం.
- సంచార జాతులకు విద్య, ఉద్యోగ అవకాశాలతో 5% రిజర్వేషన్ పరిశీలిస్తాం.
- బిసి లలో సంచార జాతులను ప్రత్యేక గ్రూపుగా గుర్తించి హక్కులు కల్పిస్తాం.
- బీసీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ కేంద్రాలను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేస్తాం.
- బీసీ పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తాం.
- వెనుకబడిన తరగతుల వారి అసైన్డ్ భూముల పునరుద్ధరణ , హక్కులకు పటిష్టమైన చర్యలు చేపడుతాం.
- గొర్రెల కొనుగోలుకు రూ.2 లక్షలు దళారీ వ్యవస్థలేకుండా నేరుగా పెంపకందారుకు DBT ద్వారా నేరుగా బ్యాంకు అకౌంట్లో జమ చేస్తాం,
- గొల్ల కురుమలను సెమీ నోమాటిక్‌లుగా గుర్తించాలని వచ్చిన విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం.
- కేంద్ర ప్రభుత్వానికి క్రీమీ లేయర్ విధానాన్ని తొలగించమని సిఫార్సు చేస్తాం.
- చేనేత ఉత్పత్తులను ఈ కామర్స్ ( అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ) లతో అనుసంధానం చేస్తాం.

- ప్రభుత్వానికీ, ప్రభుత్వ ఆధీనంలో వున్న సంస్థలకు అవసరమైన వస్త్రాల తయారీ భాధ్యతను చేనేత కార్మికులకు అప్పగించి ప్రోత్సహిస్తాం. ( ఉదా : బతుకమ్మ చీరలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు ఇచ్చే చీరలు. )
- చెరువులు, మత్స్య సంపద పై తెనుగు, బెస్త, ముదిరాజ్ లకు హక్కులు కల్పిస్తాం.
- కేరళ, తమిళనాడు మాదిరిగా తాటి, ఈత ఉత్పత్తుల బై ప్రోడక్ట్ లను తయారు చేసేందుకు శిక్షణను ఇస్తాం.
- గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టు మీదనుంచి పడి చనిపోయినట్లయితే వారికి, ఎక్స్ గ్రేషియా రూ. 10 లక్షలకు పెంచుతాం. అదేవిధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయాన్ని అందిస్తాం.
- నీరా తదితర ఉత్పత్తులను ప్రోత్సహించి దానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం.

## 20. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం (EBC)

- ఈబీసీ ల కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం.
- ఆర్య వైశ్య కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.
- రెడ్డి కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం
- ఈబీసీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు , స్కాలర్షిప్‌లు పెంచుతాం.
- బ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు రెట్టింపు చేస్తాం.

## 21 . మైనారిటీ సంక్షేమం

- సరిపడా నిధులతో మైనారిటీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తాం.
- సచార్ కమిటీ సిఫార్సుల అమలు చేస్తాం.
- ఇమాంల గౌరవ వేతనాన్ని పెంచుతాం.
- క్రిస్టియన్ పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తాం
- గురుద్వారాలో గ్రంతి లకు గౌరవ వేతనం అందిస్తాం

- మైనార్టీ బాల బాలికల విద్య కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను విస్తరిస్తాం.
- ప్రభుత్వ శాఖల్లో ఉర్దూ ప్రాధాన్యత కల్పిస్తాం.
- దళిత క్రిస్టియన్ల సంక్షేమం కోసం తగిన చర్యలు చేపడతాం.

## 22 . సింగరేణి కార్మికుల సంక్షేమం

- సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల విధానాన్ని పునః పరిశీలించి సరళీకృతం చేస్తాం.
- సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి, భద్రతకు పటిష్టమైన చర్యలు చేపడతాం.
- సింగరేణి కాలనీలలో ఆధునిక విద్యాలయాలను ఏర్పాటు  చేస్తాం.
- సింగరేణి సంస్థ నిర్వహణలో రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తాం.
- సింగరేణి సంస్థ ప్రయివేటీకరణకు కాంగ్రెస్ పార్టీ  ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించదు.
- సింగరేణి కార్మికుల వేతనాలను నిర్ణీత సమయంలో సవరించి  చెల్లిస్తాం.

## 23.  కార్మికుల సంక్షేమం

- బీడీ కార్మికులకు 2014 పీఎఫ్ కటాఫ్ తేదీని తొలగించి ‘ చేయూత’ పెన్షన్ అందిస్తాం.
- బీడీ కార్మికులను జీవితభీమా, ఈఎస్ఐ పరిధిలోకి తెస్తాం.
- అసంఘటిత కార్మికుల సంక్షేమ  బోర్డును ఏర్పాటు చేస్తాం.
- అసంఘిటిత కార్మికులకు,  ఉదా : భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కాబ్ డ్రైవర్లు, స్విగ్గీ, జొమాటో ( Gig & Platform ) సామాజిక భద్రత కల్పిస్తూ రాజస్థాన్ తరహా చట్టాన్ని అమలు చేస్తాం.
- చిరు వ్యాపారులకు , ఫుట్ పాత్ వ్యాపారస్తులకు , తోపుడు బండ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తాం.

- పట్టణ , మున్సిపాలిటీలలో వున్న చిరు వ్యాపారులకు " తై బజార్ పన్ను " రద్దు చేస్తాం.
- వీధి వ్యాపారులకు ( స్ట్రీట్ వెండర్స్) ప్రత్యేక జోన్స్ ఏర్పాటు చేస్తాం.
- "స్టార్ట్ అప్'' (Startup) ఆలోచనలకు ప్రోత్సాహం, ఐటీ ఉద్యోగుల భద్రత కోసం కొత్త చట్టాన్ని రూపొందిస్తాం.
- మహిళా సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.
- హమాలీ లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తాం.
- హమాలీలకు హెల్త్ కార్డులు మరియు ప్రతి మండల కేంద్రంలో "హమాలీ నగర్" ను ఏర్పాటు చేసి ఇండ్లను కేటాయిస్తాం.

## 24. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం (చేయూత పెన్షన్)

- 57 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ (వారి సంతానం ప్రభుత్వ ఉద్యోగులైనప్పటికీ) వృద్ధాప్య పెన్షన్లు రూ. 4000 లు ఇస్తాం.
- అన్ని జిల్లా కేంద్రాలలో " ఓల్డ్ ఏజ్ హోమ్స్'' ఏర్పాటు చేస్తాం.
- కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక బడ్జెట్

## 25. మాజీ సైనికోద్యోగుల సంక్షేమం

- మాజీ సైనికోద్యోగులు మరియు పారా మిలిటరీ దళాల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తాం.
- ప్రభుత్వ ఇండ్ల కేటాయింపులో తగు ప్రాధాన్యత ఇస్తాం.

## 26. న్యాయవాదుల సంక్షేమం

- న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తాం
- 5 సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెలకు రూ. 5 వేల గౌరవ భృతి ఇస్తాం.

- యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్స్టిట్యూట్ ద్వారా శిక్షణ ఇప్పిస్తాం.
- బార్ కౌన్సిల్ కు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 100 కోట్ల కేటాయింపు.
- న్యాయవాదులకు భీమా కింద 5 లక్షల రూపాయలు మరియు న్యాయవాదులకు వారి కుటుంబసభ్యులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేస్తాం.
- SC, ST మరియు BC న్యాయవాదులకు GP (Government Pleader), PP (Public Prosecutor ) మరియు AGP లుగా సమాన అవకాశాలు కల్పిస్తాం.
- 41 CRPC లో సవరణలు తీసుకు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం.
- అర్హులైన ప్రతి ప్రాక్టీసింగ్ న్యాయవాదికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తాం.

## 27. జర్నలిస్టుల సంక్షేమం

- రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం.
- సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం. అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లాల వారీగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం.
- మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షల నగదు ఇస్తాం.
- రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తాం.
- 'జర్నలిస్టు హెల్త్ స్కీమ్' ను జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేస్తాం.

## 28. గల్ఫ్ కార్మికులు ఎన్నారై ల సంక్షేమం

- ఎన్నారై లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం.
- గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం.

- మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు.
- విదేశాలలో వున్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేస్తాం.

## 29. దివ్యాంగుల సంక్షేమం

- 2016 వికలాంగుల చట్టం తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలయ్యేలా చూస్తాం.
- దివ్యాంగుల నెలవారీ పెన్షన్ రూ. 6000 లకు పెంచుతాం.
- ప్రభుత్వ శాఖల్లో రిజర్వేషన్ పాలసీని పటిష్టంగా అమలుపరచడంతో పాటూ, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం.
- దివ్యాంగులకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం కల్పిస్తాం

## 30. ట్రాన్స్ జెండర్స్‌ల సంక్షేమం

- ట్రాన్స్ జెండర్స్ కు లింగ మార్పిడి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డులు జారీ చేస్తూ సామాజిక భద్రత కల్పిస్తాం.
- వృత్తి విద్యా శిక్షణ, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తాం.

## 31. క్రీడారంగం

- పాఠశాలలు, కాలేజీలు మరియు యూనివర్సిటీలలో ఖాళీగా వున్న పిఇటి / పిడి పోస్టులను భర్తీ చేస్తాం.
- ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం.
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందచేస్తాం.

- ప్రతి మండల స్థాయిలో మినీ స్టేడియం, నియోజకవర్గంలో స్టేడియం, జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేస్తాం.

## 32. పోలీస్ శాంతి భద్రతల వ్యవస్థ

- హోమ్ గార్డుల వేతన సవరణలతో పాటూ అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం.
- పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్, డ్రైవర్స్ సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం.

## 33. పర్యాటక రంగం

- తెలంగాణ అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం ను అభివృద్ధి చేస్తాం.
- ఎంటర్‌టైన్మెంట్, థీమ్ పార్కులను హైదరాబాద్, తెలంగాణ జిల్లాలలో ఏర్పాటు చేస్తాం.
- తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిందూ, బౌద్ధ, క్రైస్తవ, మహమ్మదీయ, జైన్ దేవాలయాల ప్రదేశాలలో టూరిజంను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక చట్టాలను తీసుకొస్తాం.
- చారిత్రిక కట్టడాల పరిరక్షణ, టూరిజం అభివృద్ధి చేపడతాం.

## 34. జానపద కళలు- సినిమా-సాంస్కృతిక రంగం

- 50 సం. దాటిన జానపద కళాకారులకు నెలకు రూ. 3000 లు పెన్షన్ చెల్లిస్తాం.
- ఒగ్గు , డప్పు కళాకారులకు నెలసరి జీవన భృతి రూ. 3000 లు చెల్లిస్తాం.
- తెలుగు, ఉర్దూ భాషాభివృద్ధికి వాటి అకాడమీలకు ప్రత్యేక నిధులు కేటాయించి బలోపేతం చేస్తాం.
- తెలంగాణ మాండలికాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.
- రవీంద్ర భారతి లాంటి “కల్చరల్ కన్వెన్షన్ సెంటర్లను” ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్మిస్తాం.
- కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ శిబిరాలను నిర్మిస్తాం.

- చలన చిత్ర అభివృద్ధికి కొత్త స్టూడియోల నిర్మాణానికి ఆర్థిక సహాయంతో పాటూ స్థలాలను కేటాయిస్తాం.
- చిత్రపురి కాలనీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం, నిజమైన చలన చిత్ర కార్మికులకు న్యాయం చేస్తాం.
- ప్రతి మండల కేంద్రంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ ను ఏర్పాటు చేస్తాం.

## 35. ధార్మిక రంగం

- హిందూ దేవాలయాలు మరియు ఆదివాసీ , గిరిజన పూజారులకు ధూప- దీప నైవేద్యాలు కొరకు నెలకు రూ. 12 వేల ఆర్థిక చేయూత.
- అన్యాక్రాంతమైన దేవాలయాలు, మసీదులు, చర్చి భూముల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకువస్తాం.

## 36. పర్యావరణం

- వరద , విపత్తు నిర్వహణ మరియు హీట్ వేవ్ యాక్షన్ మేనేజ్మెంట్ నిర్వహణ కోసం పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తాం.
- సుస్థిరమైన పర్యావరణ వ్యవస్థ కొరకు చర్యలు తీసుకుంటాం.
- కొత్తగా నిర్మించే ప్రతి వాణిజ్య మరియు గృహ నిర్మాణాలలో ఇంకుడు గుంతలను తప్పనిసరి చేస్తాం.
- చెట్ల సంరక్షణ కోసం గ్రామాల్లోని ప్రజలను స్వచ్ఛంద వాలంటీర్లుగా గుర్తించి వారికి గౌరవ వేతనం చెల్లించి చెట్లను పరిరక్షిస్తాం.
- ప్లాస్టిక్ ను నియంత్రించి జనపనార, గోగునారతో తయారయ్యే బట్ట సంచుల తయారీని ప్రోత్సహిస్తాం.
- PCB ని ఆధునీకరించి వాతావరణ కాలుష్య నివారణలో మరింత మెరుగ్గా సేవలు అందించే (Pollution Control Ward) విభాగాన్ని ఏర్పాటుచేస్తాం.

## 37. హైదరాబాద్ విజన్- 2030

- ఉస్మానియా ఆసుపత్రిని హెరిటేజ్‌గా గుర్తించి పూర్తిస్థాయిలో ఆధునీకరించి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం.
- నాలుగు ఆధునాతన మెటర్నిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తాం .
- నాలుగు ఆధునాతన వెటర్నరీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తాం
- రెండు ఆధునాతన ENT ఆసుపత్రులు ఏర్పాటు చేస్తాం .
- రెండు ఆధునాతన సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులను నిర్మిస్తాం.
- హెచ్ఎండిఏ (HMDA) పరిధిలో వున్న మురికివాడల సమగ్ర అభివృద్ధి కోసం స్లమ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తాము
- వేస్ట్ మేనేజిమెంట్ సక్రమంగా నిర్వహించేందుకు  రీ సైక్లింగ్ యూనిట్లకు ప్రోత్సాహకాలను అందిస్తాం.
- రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో మోడరన్ మల్టీపర్పస్ పార్కులు ఏర్పాటు చేస్తాం.
- హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో వున్న కబేళాలను ఆధునీకరించి, మోడర్ నైస్ స్లాటర్ హౌస్‌లను ఏర్పాటు చేస్తాం.
- హైదరాబాద్ నగరాన్ని ముంపు రహిత నగరంగా తీర్చిదిద్ది నాలాల ఆధునీకరణ చేపడతాం.
- అన్ని మురికి వాడలలో వున్న పేదలకు, నీరు-విద్యుత్తు, డ్రైనేజీ, విద్య మరియు ఆరోగ్యం వంటి నాణ్యమైన ప్రాథమిక సేవలతో పాటు సబ్సిడీతో కూడిన సర్వీస్ కార్డులు, ఆరోగ్య కార్డులు అందిస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయితీలలో ఆస్తి పన్ను, ఇంటిపన్ను బకాయిలపై వున్న పెనాల్టీని రద్దు చేస్తాం.
- తెల్ల రేషన్ కార్డులు కలిగి వున్న యజమానుల ఇంటి పన్నును తగ్గిస్తాం.
- గ్రేటర్ హైదరాబాద్ సహా అన్ని నగరాలు మరియు మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి 25 వేల లీటర్ల మంచి నీటిని ఉచితంగా సరఫరా చేస్తాం.
- ఎల్బీనగర్ To  బీహెచ్ఇఎల్  (వయా ఆరాంఘర్ - మెహదీపట్నం- గచ్చిబౌలి) రూట్లలో కొత్త మెట్రో లైన్లను విస్తరింప చేస్తాం.

- నాంపల్లి, సికంద్రాబాద్ రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లను కలుపుతూ స్కైవాక్‌లు నిర్మిస్తాం.
- హైదరాబాద్ లో పార్కింగ్ సమస్యని అధిగమించేలా పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మిస్తాం.
- నగరపాలక మరియు మున్సిపాలిటీ కేంద్రాలలో అన్నీ ఆధునిక సౌకర్యాలతో బస్తీ పబ్లిక్ స్కూల్స్ (BPC ) ఏర్పాటు చేస్తాం.
- సెట్విన్ బస్‌ల విస్తరణతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ మేనిఫెస్టో- ఉద్యోగ నియామకాల ప్రణాళిక
### (Job Calendar)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా, స్పెషల్ డిపార్టుమెంట్ నియమాకాల మిషన్ ద్వారా చేపట్టబడుతాయి. దరఖాస్తుదారులు ఎవ్వరు ఒక రూపాయి ఫీజు కట్టవలసిన అవసరం లేదు.

| | |
|---|---|
| **1. గ్రూపు-I నియామకాలు**<br>డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, RTO, DPO, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిప్యూటి సూపరింటెండెంట్ జెయిల్స్, అసిస్టెంట్ కమీషనర్ ఆవ్ లేబర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-2, అసిస్టెంట్ డైరెక్టర్ (సోషల్ వెల్ఫేర్, విసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీస్ వెల్ఫేర్, అడ్మిని స్టేట్ ఆఫీసర్ (M & H), అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, అసిస్టెంట్ అక్కౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసరు, మండల్ పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసరు, డిప్యూటి జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) - HMWS | 1-2-2024 |
| **2. గ్రూపు-II నియామకాలు**<br>డిప్యూటి తహసిల్దార్, మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-III, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, సబ్ రిజిస్రార్ (గ్రేడ్ -II ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (పంచాయితీ రాజ్ శాఖ), ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, EO (PR & RD) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-1 దేవాదాయశాఖ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసరు, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసరు ( Handlooms ), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరు, డిస్టిల్ ప్రొబేషన్ ఆఫీసరు (Juvenile), ASWO, ATWO, ABCDO, CDPOs, ఎక్స్టెన్షన్ ఆఫీసరు (మహిళాభివృద్ధిశాఖ), డివిజినల్ అకౌంట్స్ ఆఫీసరు, స్టాటిస్టికల్ ఆఫీసర్ | Phase I<br>1-4-2024<br>Phase II<br>15-12-2024 |
| **3. గ్రూపు- III నియామకాలు**<br>సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, అసిసైంట్ ఆడిటర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరు, విలేజి రెవెన్యూ అధికారి, హెల్త్ సూపర్వైజర్ | Phase I<br>1-6-2024<br>Phase II<br>1-12-2024 |
| **4. గ్రూపు- IV నియామకాలు**<br>జూనియర్ అసిస్టెంటు (అన్ని ప్రభుత్వ శాఖలు), హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరు, డాటా ఎంట్రీ సహాయకులు ం ఆఫీసు సహాయకులు, లైబ్రరి సహాయకులు | Phase I<br>1-6-2024<br>Phase II<br>1-12-2024 |

| | | |
|---|---|---|
| 5. | అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ / అసిస్టెంట్ ఇంజనీరు రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, నీటిపారుదల, గ్రామీణ నీటిసరఫరా, ప్రజారోగ్య శాఖ, మునిసిపల్ శాఖ, మేనేజర్ (ఇంజనీరింగ్) HMWS & SB - పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్ శాఖ | 1-5-2024<br>Phase I |
| 6. | అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, వెటర్నరి అధికారులు | 1-5-2024<br>Phase I |
| 7. | అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ (Finance & Accounts) ఆఫీసర్లు (HMWS) టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, మార్కెటింగ్ సహాయకులు, సహాయక హైడ్రాలజిస్ట్, టెక్నికల్ అసిస్టెంటు, (Ground Water Dept) డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, వెటర్నరీ సహాయకులు, ల్యాబ్ టెక్నిషియన్, బాయిలర్ ఆపరేటర్, ఫీల్డ్ సూపర్వైజర్ డిప్యూటి సర్వేయర్లు, హార్టికల్చర్ సహాయకులు, సాంకేతిక సహాయకులు (ఇంజనీరింగ్ శాఖలలో) | Phase I<br>1-6-2024<br>Phase-II<br>1-12-2024 |
| 8. | ట్రాన్స్కోర్లు, కానిస్టేబుల్స్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, పోలీసు కానిస్టేబుల్స్, ఇతర యూనిఫాం సిబ్బంది | 1-3-2024 Phase-I<br>1-12-2024 Phase II |
| 9. | జూనియర్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజి లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్, ఫ్యాకల్టీ (విశ్వవిద్యాలయాలు) అటవీశాఖ కాలేజి లెక్చరర్లు / ఫ్యాకల్టి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ (విశ్వవిద్యాలయాలు) అసిస్టెంట్ లైబ్రేరియన్ (కాలేజి కమీషన్ రిక్రూట్ చేస్తుంది). | Phase I<br>1-4-2024<br>Phase-II<br>15-12-2024 |
| 10. | ఉపాధ్యాయులు, (SGT, SA) హెడ్మాస్టర్, కిండర్ గార్డెన్ ఉపాధ్యాయినిలు, ప్రిన్సిపాల్ (గురుకులం) | Phase I1-4-2024<br>Phase-II<br>15-12-2024Ph |
| 11. | స్టాఫ్ నర్సులు, ఇతర నర్సులు, హాస్పిటల్ సహాయకులు, ఫిజియో థెరపిస్టులు, ఇతర పారా మెడికల్ సహాయకులు, ఫార్మసిస్ట్ (M & H కమీషన్ రిక్రూట్ చేస్తుంది) | Phase I 1-5-2024<br>Phase-II<br>15-12-2024 |
| 12. | డాక్టర్లు, ప్రజారోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్, మెడికల్ కాలేజీలు (M & H కమీషన్ రిక్రూట్ చేస్తుంది) | Phase I<br>1-8-2024 |
| 13. | విలేజి రెవెన్యూ ఆఫీసరు, GP సెక్రటరీలు, GP స్థాయి, మండల స్థాయి సాంకేతిక సిబ్బంది | Phase I<br>1-6-2024 |